www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 17 నవంబర్ 2025
5
చిత్తూరు

28,29 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు పిలుపు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు జిల్లాలో కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు 8వ జిల్లా మహాసభల ఈనెల 28, 29లలో పలమనేరులో జరగనున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి సిఐటియు అధ్యక్షులు గిరిధర్ గుప్తా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు అని అన్నారు. ఈ కార్మిక సంఘం మహాసభలు మండలస్థాయి నుంచి ఆల్ ఇండియా స్థాయి వరకు జరుగుతున్నాయని, ఈ మహాసభలలో అనేక రకాల కార్మికుల సమస్యలపై తీర్మానాలు చేస్తామని తెలిపారు. చిత్తూరు జిల్లాలో 8వ జిల్లా మహాసభలు ఈనెల 28, 29 పలమనేరులో జరుగుతున్నాయని ఈ మహాసభలకు భారీ సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో ఆల్ ఇండియా మహాసభలు జరగనున్నాయని వీటిని కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాలుగా జరిగిన పోరాటాలను సమీక్షించి ప్రజాస్వామ్యపద్ధతిలో నూతన కమిటీని ఎన్నుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కాన్నుట్లు తెలిపారు. ఆల్ ఇండియా మహాసభలు దేశానికి దిశా నిర్దేశించే విధంగా మొట్టమొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లా కార్మిక ఉద్యమంలో సిఐటియు అగ్రభాగాన ఉందని ఈ సంఘాన్ని జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా, 108 ఉద్యోగుల సంఘం శివ, పవర్లూమ్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతిరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు నరసింహారావు

నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 17వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 3వ తేదీ సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో కూడా వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్ సెల్..

చిత్తూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్' (ప్రజల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం) 17వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు పాత డిపీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు నేరుగా తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 17వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు నగర పాలక సంస్థలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కర వేదికను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ కోరారు.

కుప్పంలో పిజిఆర్‌ఎస్

కుప్పం: కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 17వ తేదీని పిజిఆర్‌ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు పీడీ తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో తెలియజేస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

కుప్పంలో దారుణం

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్య
- హత్య చేసి ఇంట్లో పాతిపెట్టిన దుండగులు
- ఇచ్చిన డబ్బులు వెనక్కి ఇవ్వాలన్నందుకే..
- 20 రోజుల తర్వాత మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు

నిందితుడు ప్రభాకర్

ప్రజాశక్తి -కుప్పం

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే ఒకటికి రెండింతలు లాభాలు వస్తుందని వరసకు చిన్నాన్న కొడుకు చెప్పిన మాటలు విని అత్యాశపడ్డ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చివరికి దారుణ హత్యకు గురైన ఘటన చిత్తూరు జిల్లా కుప్పంలో ఆలస్యంగా వెలుగు చూసింది.

మృతుడు శ్రీనాథ్ (ఫైల్)

కుప్పం మున్సిపాలిటీ ఎన్టీఆర్ కాలనీకి చెందిన శ్రీనాథ్ 15 ఏళ్ల క్రితం కుటుంబంతో కలిసి బెంగళూరుకు వెళ్లి స్థిరపడ్డాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా నెలకు రూ.2.15 లక్షలు జీతం తీసుకుంటున్న శ్రీనాథ్‌కు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప. వరసకు చిన్నాన్న కొడుకు అయిన ప్రభాకర్ కుప్పంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోందని పెట్టుబడి పెడితే ఒకటికి రెండింతలు లాభం వస్తుందని శ్రీనాథ్‌ను నమ్మించాడు. దీంతో అత్యాశకు పోయిన శ్రీనాథ్ మూడు దఫాలుగా ప్రభాకర్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి కోసం రూ.40 లక్షలు ఇచ్చాడు. అయితే నెలలు గడుస్తున్న తిరిగి డబ్బులు రాకపోవడంతో తాను ఇచ్చిన డబ్బులు ఇవ్వాలంటూ ప్రభాకర్‌ను శ్రీనాథ్ ఒత్తిడి చేశాడు. ఈ నేపథ్యంలో గత నెల 27వ తేదీన కుప్పం వస్తే రూ.10 లక్షలు ఇస్తానని ప్రభాకర్ చెప్పడంతో శ్రీనాథ్ కుప్పం వచ్చాడు. అయితే మూడు రోజులు గడిచిన శ్రీనాథ్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కర్ణాటక రాష్ట్రం అత్తిబెళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుప్పం వెళ్లి వస్తానని చెప్పిన శ్రీనాథ్ తిరిగి ఇంటికి రాలేదని తమకు ప్రభాకర్‌పై అనుమానం ఉందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బెంగళూరు పోలీసులు ప్రభాకర్‌ను పిలిచి పలుమార్లు విచారించారు. అయితే మొదట్లో తనకేమీ తెలియదని బుకాయించిన ప్రభాకర్ పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో శ్రీనాథ్‌ను హత్య చేసి కుప్పంలో పాతిపెట్టినట్లు అంగీకరించాడు. కుప్పం మున్సిపాలిటీ డీకే పల్లికి చెందిన ప్రభాకర్ గతంలో ఓ మహిళ హత్య కేసులో ఐదేఏళ్లు పాటు కడప సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవించి 2021లో విడుదలయ్యాడు. ప్రస్తుతం రామకుప్పం మండలం ముద్రణపల్లిలో నివాసముటున్నాడు.

హత్య చేసి ఇంట్లోనే పాతిపెట్టి..

గత నెల 27వ తేదీన కుప్పం వచ్చిన శ్రీనాథ్‌ను ప్రభాకర్ చిత్తూరుకు చెందిన జగదీష్‌తో కలిసి కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ప్రభాకర్ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ శ్రీధర్‌ను అతి కిరాతకంగా ముఖంపై సుత్తితో కొట్టి హత్య చేశారు. మృతదేహాన్ని అప్పటికే బెడ్ రూమ్‌లో సుమారు నాలుగున్నర అడుగుల మేర తవ్వుకున్న గోతిలో పాతిపెట్టాడు. దీంతో అత్తిబెళ పోలీసులు ఆదివారం కుప్పం పోలీసులు రెవెన్యూ అధికారులను వెంటబెట్టుకున శ్రీనాథ్ మృతదేహాన్ని పాతిపెట్టిన ఇంటి వద్దకు ఇద్దరు నిందితులను తీసుకువచ్చారు. నిర్మాణంలో ఉన్న ఇంటి బెడ్ రూమ్‌లో సుమారు నాలుగున్నర అడుగుల గోతిలో పాతిపెట్టిన శ్రీనాథ్ మృతదేహాన్ని వెలికి తీశారు. శ్రీనాథ్ మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి డీకే.పల్లి శ్మశానవాటికలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

డబ్బు కోసం దారుణం..

దారుణ హత్యకు గురైన శ్రీనాథ్ నిందితుడు ప్రభాకర్‌కు వరుసకు తమ్ముడు. అయితే ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ శ్రీనాథ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు ప్రభాకర్‌ను ఒత్తిడి చేయడంతో పథకం ప్రకారం శ్రీనాథ్ కుప్పం పిలిపించి హత్య చేశాడు. గతంలో హత్య కేసులో ముద్దాయిగా ఉన్న ప్రభాకర్ సినీ పక్కిలో పథకం రచించి గత నెల 27న బెంగళూరు నుండి శ్రీనాథ్ కుప్పం రమ్మన్నాడు. అయితే వచ్చేటప్పుడు సెల్ ఫోన్ ఇంట్లోనే పెట్టేసి రావాలని, కుప్పం రైల్వేస్టేషన్‌కు రాగానే తలకు తోపీతో పాటు ముఖానికి మాస్క్ వేసుకుని ఎవరికంటా పడకుండా జగనన్న కాలనీకి రావాలని చెప్పాడు. ఇంజనీరింగ్ చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న శ్రీనాథ్ మూర్ఖంగా ప్రభాకర్ చెప్పిన మాటలు విని కుప్పం వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

జైల్లో పరిచయం.. హత్యలో భాగస్వామ్యం

కుప్పంలో శ్రీనాథ్‌ను దారుణంగా హతమార్చిన ప్రభాకర్‌కు కడప జైల్లో గిరిధర్ అనే ఖైదీ పరిచయమయ్యాడు. గతంలో ఓ హత్య కేసులో ప్రభాకర్ ఐదేళ్లపాటు కడప జైల్లో శిక్ష అనుభవించాడు. ఈ క్రమంలో చిత్తూరుకు చెందిన జగదీష్ జైల్లో పరిచయమయ్యాడు. అయితే వీరు 2021లో శిక్ష పూర్తి చేసుకుని విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో గత నెల 27న శ్రీనాథ్‌ను కుప్పంకు పిలిపించి జగనన్న కాలనీలో ఇంట్లో హత్యచేసి బెడ్రూంలో పూడ్చిపెట్టారు. జైల్లో పరిచయం కాస్త మరో హత్యకు భాగస్వామ్యం చేసింది.

మృతదేహాన్ని వెలికి తీస్తున్న పోలీసులు

పక్కాగా ఐసిడిఎస్ సేవలు

- వెంకటేశ్వరి, స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ - ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీశిశు సంక్షేమశాఖ పక్కాగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, బాలింతలు, గర్భతులకు సేవలు అందిస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు వెంకటేశ్వరి తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ప్రాజెక్టు అధికారులు, సూపర్‌వైజర్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతోందని తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న సేవలు గురించి ఆమె తెలియజేశారు.

ప్రజాశక్తి: జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

పీడీ: జిల్లాలోని 31 మండలాల పరిధిలో 1,795 మెయిన్, 625 మిని అంగన్వాడీ కేంద్రాలున్నాయి. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో లెక్‌టేటింగ్ (బరువు) తక్కువ ఉన్న పిల్లలు 9.158 మందిని గుర్తించాం, వీరి పౌష్టికాహారం అందిస్తున్నాం

ప్రజాశక్తి : అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న పిల్లల సంఖ్య ఎంత...?

పీడీ: ప్రస్తుతం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఏడు నెలల నుండీ మూడు సంవత్సరాల వయసు గల పిల్లలు బాలురు 29,731, బాలికలు 28,230 అలాగే మూడు సంవత్సరాల నుండీ ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు బాలురు 19,816, బాలికలు 19, 782 మంది ఉంటున్నారు.

ప్రజాశక్తి: అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులకు ఎలాంటి సేవలు అందుతున్నాయి..?

పీడీ: జిల్లాలోని 2,420 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 19,727 మంది గర్భవతులు, బాలింతలకు బాలసంజీవిని పథకం ద్వారా బియ్యం మూడు కేజీలు, కందిపప్పు ఒక కిలో, అయిల్ 500 గ్రాములు, కోడిగుడ్లు -25, పాలు ఐదు లీటర్లు అలాగే బాలసంజీవి కిటు రాగిపిండి రెండు కేజీలు, అటుకులు ఒక కేజీ, బెల్లం 250 గ్రాములు, వేరుశనగ చిక్కిలు 250 గ్రామలు, ఎండు ఖర్జూరాలు 250 గ్రామలు టిహెచ్ఆర్ (టేక్‌హోం రేషన్) రూపంలో అందిస్తున్నాం.

ప్రజాశక్తి: మిని అంగన్వాడీలు మెయిన్ అంగన్వాడీలు మారారు, వీరు ఎలాంటి విధులు నిర్వహించాలి?

పీడీ: ప్రభుత్వం మిని అంగన్‌వాడీలను మెయిన్ అంగన్వాడీలు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా ఆడర్ కాపీలను అందించడం జరిగింది. ఇలా మారిన సెంటర్లలో ఆయాల నియామకం చేపట్టాల్సి ఉంది. ప్రస్తుతం మెయిన్ అంగన్వాడీలు నిర్వహిస్తున్న విధంగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది, వారి జీతం పెరుగుతుంది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరు మిని అంగన్వాడీలు ప్రమోషన్లకు నోచుకోలేదు.

ప్రజాశక్తి: సఖీ వన్‌స్టాఫ్ సెంటర్ ఎలా పని చేస్తోంది?

పీడీ: జిల్లా కేంద్రంలో సఖీ వన్‌స్టాప్ సెంటర్ నడుస్తోంది. జూన్ 2024 నుండీ జూలై 2025 వరకు రిజిస్టర్ కాబడిన 147 కేసులు, గృహహింస డోమెస్టిక్ వైలెన్స్ చట్టం కింద్ర నమోదు కాబడ్డాయి. 168 కేసులకు సంబంధించి మహిళలకు వారి వైవాహిక జీవితంలో ఎదురౌతున్న సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరిగింది.

సిటీ యూనిట్ ఏపీ ఎన్జీవో కార్యవర్గం ఏకగ్రీవం

ఏపీ ఎన్జీవో సిటీ యూనిట్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఏపీ ఎన్జీవో చిత్తూరు సిటీ యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షులు రాఘవుల పర్యవేక్షణలో విక్రమ్, బాలసుబ్రమణ్యం ఎన్నికల పరిశీలకులుగా ఆదివారం ఎన్జీవో భవన్లో మురళీమోహన్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. కార్యవర్గ ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్ సమర్పించడం జరిగింది. ఒక్క నామినేషన్ రావడం జరిగినది కనుక వారిని ఏకగ్రీవంగా ఎనికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. యూనిట్ అధ్యక్షులు, భాను ప్రకాష్ , సహాయ అధ్యక్షుడుగా, గురునాథం, కార్యదర్శి, ప్రసాద్ బాబు, ఆర్గనైజేషన్ సెక్రెటరీ, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా, ప్రవీణ్, సుబ్రహ్మణ్యం, మురుగేష్, పవన్ కుమార్, ఉపాధ్యక్షులు సరిత, జాయింట్ సెక్రెటరీగా, సంతోష్, బాబు జై మనోహర్, బాలాజీ, కృష్ణ, గిరిధర్ రావు, జాయింట్ సెక్రెటరీ, సుమనప్రియ, కోశాధికారిగా, సుభాన్ భాష, కమిటీ సభ్యులుగా ముఖేష్, మహేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

న్యూయార్క్ స్కూల్‌లో ఐఐటి కోచింగ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నీట్, మెయిన్స్, జేఈఈ, ఐఐటి కోచింగ్ నగరంలోని న్యూయార్క్ స్కూల్లో అలెన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విజ్ఞానసుధ విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ లీలా కుమారి అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ నుంచి అకడమిక్ హెడ్ రజిత్ భార్గవ్, అలెన్ టీం నుంచి అమిత్, సూర్య రాజేష్, శ్రీహరి, నాగమల్లయ్య, సావాన్ అగర్వాల్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా అపోలో యూనివర్సిటీ ప్రొఫెసర్ కబిలన్ హాజరయ్యారు. శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పుడు జిల్లాలో అత్యుత్తమ విద్యాప్రమాణాలతో, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు ఐఐటీ, జేఈఈ మెయిన్, నీట్‌లో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇకపై చిత్తూరుకు దూరంగా ఉన్న చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు వెళ్ళి చదువుకోవాల్సిన అవసరం ఉండదని తెలిపారు. అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్ అకడమిక్ హెడ్ రజిత్ భార్గవ్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో న్యూయార్క్ స్కూల్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోర్సులను ప్రారంభిస్తున్న అలెన్ ప్రతినిధి బృందం

హడలెత్తిస్తున్న 'గజరాజులు'..!

- భయాందోళనలో అటవీ సమీప గ్రామప్రజలు
- ఏనుగు దాడులకు శాశ్వత పరిష్కారం ఎప్పుడో..?

ప్రజాశక్తి- రామకుప్పం

కౌండిన్య అభయారణ్య పరిధిలోని కుప్పం నియోజకవర్గ అటవీ సరిహద్దు గ్రామాల్లో వారం రోజులుగా ఎప్పుడు ఏ వైపు నుండి ఏనుగులు వచ్చి పడతాయోనని ప్రజలు హడాలిపోతున్నారు. రామకుప్పం మండల పరిధిలోని ననియాల, ననియాల తాండా పరిసరాల్లోని పంట పొలాలపై జంట ఏనుగులు ఆదివారం రాత్రి దాడి చేశాయి. అటవీ సిబ్బంది, ట్రాకర్లు వాటిని అడవిలోకి తరిమెందుకు తపాకాయలు పేల్చి, నానా తంటాలు పడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు రాత్రి వేళల్లో ఇంటి నుండి బయటకు రావద్దని, జాగ్రత్త గా ఉండలని ప్రజలను అటవీ అధికారులు అప్రమతం చేస్తున్నారు. చీకటి పడితే ఇళ్లను వదిలి పొలాల వైపు వెళ్లేందుకు ప్రజలు, రైతులు బేంభేలెత్తిపోతున్నారు. ఆరిమానుపెంట పరిసరాల్లోను ఒంటరి ఏనుగు తచ్చాడుతున్నట్టు సమాచారం.


ఆదివారం సాయంత్రం పంట పొలాల్లోకి వచ్చిన జంట ఏనుగులు

నియోజకవర్గ పరిధిలోని కూరమాయిపల్లిలో శుక్రవారం ఒంటరి ఏనుగు దాడిలో పంటకు కాపలా ఉన్న కిట్టప్ప అనే రైతు మృతి చెందగా, శనివారం సరిహద్దుల్లోని బర్గురు వద్ద ఐదు ఏనుగుల గుంపు దంపతులపై దాడిచేయగా జీవమ్మా మరణించగా, గోవిందన్ తీవ్రంగా గాయపడిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో అడవి నుండి గుంపులు గుంపులుగా విడిపోయిన ఏనుగులు పగలంతా అడవుల్లో తిరుగుతూ, చీకటి పడగానే సమీపంలోని అటవీ గ్రామాలపై పడుతున్నాయి. అటవీ సరిహద్దు చుట్టూ సోలార్ పెన్సింగ్, కాందకాలు ఏర్పాటుతో పాటు అడవిలో ఏనుగులకు సమృద్ధిగా ఆహారం, నీరు అందించే చర్యలు చేపడితే తప్పా గజదాడులు తగ్గవని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

పంటను తొక్కి నాశనం చేసిన ఏనేగులు (ఫైల్ ఫొటో)

విశాఖ సమ్మేట్ విజయవంతం

సతీష్ కుమార్ ది ముమ్మాటికి హత్యే..: ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

ఈనెల 14,15 తేదీల్లో వైజాగ్ వేదికగా జరిగిన సిఐఐ సదస్సు విజయవంతంగా ముగిసిందని, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తోందని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు తెలిపారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ, సిఆర్.రాజన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్, ఎమ్మెల్సీ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన సిఎం ఏపీని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర మూడు ప్రాంతాల ప్రగతికి పునాదులు వేసి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని అన్నారు. సిఐఐ సమ్మెట్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సిఐఐ సదస్సు ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ మారారని, భావితరాల భవిష్యత్తుకు నిదర్శనమని అన్నారు. పరకామణి అవినీతి కేసులో ప్రధాన సాక్షి సతీష్ కుమార్ ది ముమ్మాటికీ హత్యేనని, వైసిపి నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు పక్కా ప్రణాళిక ప్రచారం హత్య చేశారని ఆరోపించారు. సమావేశంలో కోదండ యాదవ్, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పై గ్లోబల్ దృష్టి: ఎమ్మెల్యే గురజాల

విశాఖలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్‌తో ఆంధ్రప్రదేశ్‌పై గ్లోబల్ దృష్టి మళ్లిందని, పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మరోసారి తమ ప్రావీణ్యాన్ని నిరూపించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ విజయవంతంగా జరగడమే కాకుండా, మొత్తంగా 613 ఒప్పందాల ద్వారా 13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడంపై ఎమ్మెల్యే ఆదివారం హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

అంగన్వాడీల నుంచి
డబ్బులు వసూలు చేయడం దారుణం
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : గతంలో 42 రోజులు సమ్మె చేసిన ఫలితంగా మినీలను మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఆలస్యంగానైనా ప్రస్తుత ప్రభుత్వం మినీలను ప్రమోషన్ చేయడం జరిగిందని, అయితే జిల్లాలో కొంతమంది ప్రాజెక్టు అధికారులు వారేదో ఘనకార్యం చేసినట్లు అంగన్వాడీల దగ్గర ఒకనెల వేతనం ఇవ్వాలని ఒత్తిడి తీసుకురావడం దారుణమని, వారిపై చర్య తీసుకోవాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయకుండా పాలకులు నిర్లక్ష్యం చేయడం వలన రెండు సంవత్సరాల క్రితం 42 రోజులు పాటు సుదీర్ఘంగా సమ్మె చేసి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చివరికి చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించడంతో ప్రభుత్వం దిగివచ్చి యూనియన్‌తో చర్చలు జరిపి రాతపూర్వకంగా సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ పోరాటాల ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా పరిష్కారం చేయకపోవడంతో మరోసారి పోరాటానికి సిద్ధమవ్వడంతో ప్రభుత్వం మినీ అంగన్వాడీలను మెయిన్‌గా మార్చడం జరిగిందన్నారు. అయితే కొన్ని ప్రాజెక్టుల్లో అధికారులు తమ వల్ల సమస్య పరిష్కారం అయ్యిందని, జిల్లా అధికారులకు ఇవ్వాలని పేరుతో ఒకనెల వేతనం ఇవ్వాలని అంగన్వాడీలను ఒత్తిడి తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి ప్రాజెక్టులపై పర్యవేక్షించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయాలని దృష్టి పెట్టకుండా ఇంకా కొన్ని ప్రాజెక్టులలో సమన్వయ కమిటీలు జరుపుకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ డిపో ఔట్సోర్సింగ్ కార్మికుల
నూతన కమిటీ ఏకగ్రీవం

ఎన్నికైన నూతన కమిటీ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా తెలిపారు. ఆదివారం సిఐటియు ఆఫీసులో గిరిధర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దావత్, కార్యదర్శి నిరంజన్, కోశాధికారి మోహన్, ఉపాధ్యక్షులు ఆనంద్, సహాయ కార్యదర్శులుగా గజేంద్ర, పూర్ణ, చాందిని, సైమాన్, కమిటీ సభ్యులు గుర్రమ్మ, హనీష్, ఆఫ్రిజిల్, నీలిమ, కృష్ణమ్మను ఎన్నుకోవడం జరిగింది.

మండలాల టిడిపి అధ్యక్షుల వద్ద ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే

మండల టిడిపి అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: జిడి నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు పాలసముద్రం మండలం తాళ్లూరు శివ, వెదురుకుప్పం మండలం మోహన్ మురళి, పెనుమూరు మండలం రుద్రయ్యనాయుడు, ఎస్ఆర్పురం మండలం జయశంకర్ నాయుడు, గంగాధర నెల్లూరు మండలం స్వామిదాస్, కార్వేటినగరం మండలం చంగల్రాయయాదవ్లు వద్ద ఎమ్మెల్యే డాక్టరు థామస్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. పెనుమూరు మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రమ్స్ వాయిస్తూ టపాసులు పేలుస్తూ క్రేన్లతో పూలమాలలు వేస్తూ వేదిక వద్దకు చేరుకున్న మండల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, బంధువులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు ట్రోఫీని అందిస్తున్న దృశ్యం

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ

ప్రజాశక్తి -గుడిపల్లి: గుడిపల్లి మండలం పచార్లపల్లిలో ఒకరోజు క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. ఈ టోర్నమెంటులో మొదటి బహుమతి, రెండో బహుమతి నిర్ణయించారు. యువకులు ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి ప్రచార్లపల్లి క్రికెట్ టీం గెలించింది. రెండవ బహుమతి బిజిగానిపల్లి గ్రామ యువకులు గెలిచారు. టిడిపి కో యూనిట్ ఇన్చార్జ్ భాస్కర్, మండల తెలుగు యువత అధ్యక్షులు బాలు నగదు, ట్రోఫీ అందించారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

ప్రజాశక్తి -కార్వేటినగరం :కార్వేటినగరం మండల టిడిపి అధ్యక్షుడుగా చెంగల్రాయల యాదవ్ ప్రమాణ స్వీకారం చేసే సందర్భంగాఎమ్మెల్యే థామస్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి నాకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని, మండలంలో పార్టీ బలోపేతానికి కష్టపడతానని కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. రానున్న 3 సంవత్సరాలలో ఎపుడు చూడని అభివృద్ధి ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో చూడబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ఆర్పురం: ఎస్ఆర్పురం మండల టిడిపి అధ్యక్షుడిగా గంధమనేని జయశంకర్ నాయుడు తనకు పదవి లభించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ డాక్టర్ వియం థామస్ కు పార్టీ అధిష్టానానికి రుణపడి వుంటానని ఆయన తెలిపారు.

వన భోజనం విజయవంతానికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి- పలమనేరు : చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో పలు సేవా కార్యక్రమాల్లో నిస్వార్థంగా ముందుండి సేవ చేస్తున్న పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వనభోజనాలకు విచ్చేసి విజయవంతం చేసినందుకు పలమనేరు పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు ఆనంద్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్తీక వనభోజనం కార్యక్రమానికి భారీ సంఖ్యలో పలమనేరు పుర ప్రముఖులు విచ్చేసి నందులకు వారికి, అదే విధంగా అక్కడికి రాను పోను బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యానికి అక్కడ స్థలం అనుమతి ఇచ్చినందుకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి, మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ పోలీసు శాఖ వారికి ప్రత్యేకంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

అనాథకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

అనాథకు అంత్యక్రియలు

ప్రజాశక్తి,-పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించామని పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆసంఘం సభ్యులు మాట్లాడు తూ..నియోజకవర్గ పరిధిలోని పెద్ద పంజాణిలో 2 రోజుల క్రితం మృతి చెందాడన్నారు. అయితే మృతుని తరపున వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో పంజాణి ఎస్ఐ మారెప్ప సూచనల మేరకు ఆ మృతదేహానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు. ఇందులో హెల్పింగ్ హ్యాండ్స్ శివ, షణ్ముఖ తేజ , నరేంద్ర, పాల్గొన్నారన్నారు.

బాధిత రైతులకు పరిహారం

- 409 మంది రైతులకు 154.99 హెక్టార్లలో పంటనష్టం
- రూ.38.78 లక్షల నష్ట పరిహారం చెల్లింపు

ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి): అక్టోబర్లో మెందా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, పూతలపట్టు, పుంగనూరు, గంగాధర్ నెల్లూరు, నాలుగు నియోజకవర్గాల్లోని 14 మండలాల పరిధిలో సుమారు 409 మంది రైతులకు 154.9 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేశారు. నాలుగు నియోజకవర్గాల సంబంధించి వేరుశనగ, వరి వివిధ పంటలకు 38.78 లక్షల రూపాయలు నష్టపరిహార నివేదిక జిల్లా వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. చిత్తూరు నియోజకవర్గానికి రూ.4.75 లక్షలు, పూతలపట్టు నియోజకవర్గం లోని ఐరాల మండలానికి రూ.1. లక్ష, యాదమరి మండలానికి ఒకటి పాయింట్ రూ.1.59 లక్షలు, బంగారుపాళ్యంకు రూ.1.50 లక్షలు, పూతలపట్టుకు రూ.3.78 లక్షలు, తవణంపల్లికి రూ.0.57, ఎస్ఆర్ పురం మండలానికి రూ.2.79లక్షలు మేర ప్రతిపాదించారు. కార్వేటి నగరం 0.43, వేలు, పాలసముద్రం 25 వేలు, జీడి నెల్లూరు 2.73 లక్షలు , పెనుమూరు రూ.13.78, లక్షలు, వెదురుకుప్పం రూ.4.68 లక్షలు ఎస్ఆర్ పురం రూ.2.79 లక్షలు, నాలుగు నియోజకవర్గాల్లోని 409 మంది రైతులకు సంబంధించి 38.78 లక్షల రూపాయలు పంట నష్టం అంచనా ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి అందించామని తెలిపారు. మెందా తుపాను పంట నష్ట పరిహారం పంట నష్టపోయిన రైతు బ్యాంకు ఖాతాలలో ఆన్లైన్ ద్వారా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ అవుతుందని చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

నష్టపోయిన పంటను అంచనా వేస్తున్న అధికారులు

తీవ్ర తాగునీటి దాహం!దాహం!

- నీరు ఉన్నా అధికారుల నిర్లక్ష్యం
- గంగినాయనపల్లిలో తాగునీటి సమస్య జఠిలం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లి గ్రామంలో వారం రోజులుగా తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గ్రామంలో పుష్కలంగా తాగునీరు ఉన్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది. ఇటీవలి వర్షాల కారణంగా గ్రామంలోని ప్రధాన తాగునీటి బోరు మోటారులో లోపం ఏర్పడింది. దీంతో అధికార యంత్రాంగం మరో బోరుకు మోటారు మార్పిడీ చేపట్టాలని నిర్ణయించినప్పటికీ, పనిలో నిర్లక్ష్యం కారణంగా వారం రోజులుగా పని ప్రారంభించకపోవడం గ్రామస్థుల్లో ఆగ్రహానికి దారి తీసింది. తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళలు గత కొద్దిరోజులుగా గ్రామంలోని వ్యవసాయ బోర్లు, బావులు వద్దకు వెళ్లి అతి కష్టంతో తీసుకొచ్చి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పట్టించుకునే అధికారి లేరు

'నీళ్ల కోసం మేము ఎన్నో కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది..'అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు సమస్యను ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి మోటార్ సమస్యను పరిశీలించి త్వరలోనే మరమ్మతులు పూర్తి చేసి తాగునీటిని అందిస్తాం' అని హామీ ఇచ్చారు. అయితే గ్రామస్థులు మాత్రం 'ప్రతి సారి ఇదే మాటలు చెబుతున్నారు. కానీ పని మాత్రం త్వరగా చేయడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల తాగునీటి బోరు నుండి వృథాగా వెళుతున్న తాగునీరు తమకు పెద్ద సమస్యగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వృథాగా వెళుతున్న తాగునీరును పైప్ లైన్ ద్వారా ట్యాంకర్కు అందే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం ఎప్పుడు జరుగుతుందో గ్రామస్తులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

వ్యవసాయ బోర్ల వద్ద నీటిని తెచ్చుకుంటున్న ప్రజలు

సిపిఆర్ విధానాన్ని వివరిస్తున్న వైద్యులు

మానసిక ఒత్తిడితోనే గుండె నొప్పి

- డాక్టర్ శ్రీనివాస్

ప్రజాశక్తి -పుంగనూరు : మానసిక ఒత్తిడితోనే గుండె నొప్పి వస్తుందని స్విమ్స్ ప్రొఫెసర్, ప్రముఖ సిపిఆర్ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అక్షర ప్రీస్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సివిఆర్ పై ఆదివారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి స్విమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం అనేక కారణాలతో, వ్యసనాలతో మానసిక ఒత్తిడితో గుండె నొప్పి కారణంగా వెంటనే చని పోతు న్నారన్నారు. అలాంటి వారిని సి పిఆర్ పద్ధతి ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. వీటిపై ప్రజలకు సామాజిక అవగాహన అవసరమన్నారు. అందులో భాగంగానే ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాన గణేష్, రాజారెడ్డి, సభ్యులు డాక్టర్ విజయ కుమారి డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ శరణ్ కుమార్ డాక్టర్ జాన్, అనిల్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ భాస్కర్ జెట్టి, ముని రాజా, ఆవుల హరిప్రసాద్, భాస్కర్ రెడ్డి , మానవతా సంస్థ సభ్యులు ఏసి నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, మర్లపల్లి హరినాథ్ రెడ్డి, బిక్కా విజయ్ కుమార్, భార్గవ్, అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభిస్తున్న దృశ్యం

ఆలయంలో నిత్యాన్నదానం

ప్రజాశక్తి -సోమల: సదుం మండలం ఎర్రాతివారిపల్లె కోటమలై అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యా అన్నదానం కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఆదివారం ప్రారంభించారు. పుంగనూరుఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రతిఏటా కార్తీక మాసంలో ఆలయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం భక్తులకు అందజేస్తున్నారు. ఇదే క్రమంలో ఆదివారం అన్నదానం ప్రారంభించి మకర జ్యోతి దర్శనం వరకు నిత్యం మూడు పూటలా అయ్యప్ప భక్తులకు ఇతర సాధారణ ప్రజలకు అన్నదానం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం అయ్యప్ప దర్శనం కోసం అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సందడిగా కార్తీక వన భోజనాలు

ప్రజాశక్తి - పలమనేరు రూరల్ (గంగవరం): పలమనేరు పరిరక్షణ సమితి, ఏపీఎన్జీజీవో సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గంగవరం మండలం మామడుగు అటవీశాఖ గజారామం నర్సరీలో కార్తీక వనభోజనాలు ఆదివారం ఘనంగా, సందడిగా నిర్వహించారు. పిల్లలు, మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి వందలాది మంది రావడంతో కార్యక్రమ ప్రాంగణం కళకళలాడింది. పిపిఎస్ అధ్యక్షులు నరసింహులు, ఎన్జీఓ సంఘ అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, సమాజంలోని అన్ని వర్గాలను ఒకేచోట చేర్చడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. 'మన సంప్రదాయాలను పునరుజ్జీవింపజేసే కృషిలో ప్రజల భాగస్వామ్యం తమ ప్రయత్నాన్ని విజయ వంతం చేసిందని పేర్కొన్నారు. ఉసిరి వనంలో సంప్ర దాయ బద్ధంగా భోజనాల ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి నిర్వాహకులైన పిపిఎస్ కార్యవర్గ సేవలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా, పిల్లల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. ముఖ్య అతిథులుగా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి నారాయణ, ప్రభాకర్ రాజు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆనందబాబు

రాయలసీమ అభివృద్ధి వేగవంతం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పలమనేరు: ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మిక వేదికగా విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని, ఈ పెట్టుబడుల వల్ల రాయలసీమ అభివృద్ధి వేగంగా సాగుతుందని పలమనేరు ఎమ్మెల్యే అమర నాథరెడ్డి పేర్కొన్నారు. విశాఖలో రెండు రోజులు పాటు నిర్వహించిన సిఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై పలమనేరు టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా పెట్టుబడులకు పునాది పడడమే కాకుండా మన రాష్ట్రంపై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని కొనియాడారు. ఉమ్మడి కర్నూలు డ్రోన్ హబ్గా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు రెన్యూవల్ ఎనర్జీ హబ్గా, తిరుపతి మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు టెక్స్టైల్ హబ్లుగా నిలువనున్నయన్నారు. ఇక రాయలసీమ కేంద్రంగా ఏరో స్పేస్ రంగాల్లో రూ.1200 కోట్లతో రేమాన్ సంస్థ పెట్టు బడులు పెట్టడం భవిష్యత్తులో రాయలసీమ ఏరోస్పేస్ సిటీగా ఎదిగేందుకు దోహదం కానుం దన్నారు. గతంలో రాయల సీమలో పెట్టుబడులు పెట్టడా నికి వెనుకంజ వేసిన కంపెనీలు ఇప్పుడు ప్రభుత్వ స్థిరత్వం, పారదర్శకత చూసి ముందుకు వస్తుండడంతో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందనుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు పలువు రు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాళ్లూరు శివకు ఘన సన్మానం

ప్రజాశక్తి -పాలసముద్రం: పాలసముద్రం మండల టిడిపి అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన తాళ్లూరి శివను ఆదివారం పలువరు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే థామస్ను ఎన్నడు మరువలేనన్నారు. ఈ పదవి వచ్చేందుకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని తెలిపారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీ లో టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుందని యువతకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం ఆయనను అభిమా నులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

ఉద్యమ కారులను స్మరించుకోవడం మన బాధ్యత

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: గ్రంథాలయాల కోసం ఉద్యమాలు చేపట్టిన వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుండి గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తున్నాయని వీటిని ప్రారం భిం చేందుకు మన పూర్వీకులైన ఉద్యమకారులు రంగ నాథన్, అయ్యంకి వెంకట రమణయ్య ఉద్యమాలు చేపట్టి గ్రంథాలయాల కోసం పోరాడారని, వీరిని స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు జోహార్ హుస్సేన్, పలువురు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యమ కారులకు నివాళులర్పిస్తున్న గ్రంథాలయ అధికారులు

మాలల హక్కుల పరిరక్షణకు పోరాడుతాం

ప్రజాశక్తి- పెద్దపంజాణి:రాష్ట్రంలో మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ ఆధ్వర్యంలో పోరాడుతామని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కెళవాతి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం మాల మహానాడు రాష్ట్ర మహాసభలు మదనపల్లి పట్టణం లోని సి యస్ ఐ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్ హాజరై రాష్ట్ర, రాయలసీమ కమిటీలను ఎన్నుకున్నారు. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షు డుగా కెళ వాతి సుబ్ర మణ్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దాశినం పల్లి శివయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కెళవాతి సుబ్రమణ్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద పంజాణి మండల అధ్యక్షుడు మంజునాథ్, తిప్పన్న, రామచంద్ర, వెంకటేశు పాల్గొన్నారు.

కెళవాతి సుబ్రహ్మణ్యం

దాశినంపల్లి శివయ్య

క్రైం న్యూస్

ప్రమాదంలో గాయపడిన లతీఫ్

ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి కాలు విరిగి గాయపడిన సంఘటన బెంగళూరు తిరుపతి హైవే రోడ్ లోని పెద్ద గొట్టిగల్లు పంచాయతీ బోణం వారి పల్లి వద్ద ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. రొంపిచర్లకు చెందిన లతీఫ్ పీలేరులో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం పని ముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంలో స్వగ్రామ మైన రొంపిచర్ల కు వెళుతుండగా రొంపిచర్ల కు చెందిన జవహర్ బోణం వారిపల్లి దగ్గర రాంగ్ రూట్లో ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో లతీఫ్ ఎడమ కాలు విరిగి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ తరలించారు. రొంపిచర్ల హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాత కక్షలతో దాడి

- రాళ్లతో ఘర్షణ
- పలువురికి గాయాలు

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): పాత కక్షల కారణంగా రాళ్లతో ఘర్షణకు దిగడంతో పలువురు గాయపడిన సంఘటన మండలంలోని పత్తికొండలో ఆదివారం చోటు చేసు కుంది. గ్రామా నికి చెందిన వసీం కుటుంబీకులు మీడియాతో మాట్లా డుతూ బాలసుబ్ర మణ్యం శనివారం రాత్రి అకారణంగా తమను దూషిస్తూ రాళ్లతో దాడి చేశాడని దీంతో తమ ఇంట్లో ఆడవారికి, తమ తలలు పగిలి తీవ్ర గాయాల య్యాయని అర్ధరాత్రి పోలీసులకు సమాచారం అందించా మన్నారు. ఈ విషయం తెలుసుకున్న బాల సుబ్రహ్మణ్యం తమపైనే పోలీసులకు కంప్లైంట్ చేసి ఆసుపత్రిలో జాయిన్ అయ్యాడని, గతంలోనూ ఇదే రీతిలో ప్రవర్తించాడన్నారు. వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు కేసులు పెట్టిన పోలీసులు మందలించి వదిలేశారని, అతని వల్ల తమ కుటుంబానికి ప్రాణహాని వుందని దయవుంచి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కాగా ఘటన రాజకీయ కోణంలో జరిగిం దా.. లేదా? పాత కక్షల నేపథ్యంలో జరిగిందనేది పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి వుంది.

గాయపడ్డ వసీం తల్లి

ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -బంగారుపాలెం: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. సిఐ శ్రీనివాస్ కథనం మేరకు కల్లూరు పల్లి గ్రామానికి చెందిన రంగయ్య శెట్టి కుమారుడు మొగిలి శెట్టి (72) పది రోజులకు ముందు కేజీ సత్రం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మొగిలి శెట్టికి తీవ్ర గాయాలు కాగా వేలూరు నిర్వి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి వికటించడంతో ఆదివారం మృతి చెందాడు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జెసిబి ఢీకొని వ్యక్తి మృతి

- రోడ్డుపై మృతుడి బంధువులు,
- గ్రామస్తుల నిరసన

ఈజాశక్తి,- పూతలపట్టు: పూతల పట్టు మండలం రంగంపేట వద్ద ఆదివారం రాత్రి ద్విచక్ర వాహ నాన్ని జెసిబి ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెం దాడు. పోలీసుల కథనం మేరకు మద్దిలే గారి పల్లి గ్రామానికి చెందిన గిరి (35) ద్విచక్ర వాహ నం పై వస్తుండగా జెసిబి ఢీకొంది. ఈ ప్రమాదంలో జెసిబి డ్రైవర్ పరారీకాగా.. కనీసం యజమాని కూడా సంఘటన స్థలానికి రాలేదని, వీరు వచ్చేవరకు తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని ముట్టుకోవద్దని గ్రామస్తులు పోలీసులకు అడ్డు తగిలారు. సుమారు అర్ధగంట పాటు ఈ హై డ్రామా నడిచింది. పలువురు నాయకులు చొరవ తీసుకోవడంతో సమస్య కాస్త సద్దుమణిగింది.

జెసిబి ఢీకొని మృతిచెందిన వ్యక్తి

జంగిల్ వర్క్ పనుల్లో నాణ్యత లోపం!

- పర్యవేక్షణ లోపమే కారణం- వాహనదారుల ఆవేదన

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): రోడ్లు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏడాదిలో ఒక్కసారి గ్రామీణ రహదారులలోని ఇరువైపున సుమారు రెండు మీటర్లు ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు గడ్డి తొలగించాలి.. అయితే గుత్తేదారులు ట్రాక్టర్ డోజర్తో ఎలాంటి పిచ్చి మొక్కలు తొలగించక పైపైన లాక్కుంటూ వెళ్లిపోతుండడంతో ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు అలాగే వుండిపో తున్నాయని పలుచోట్ల ప్రమాదకరమైన మలు పులు అనేకం ఉన్నాయని ఆ ప్రాంతాల్లో సైతం ముళ్ల కంపలు తొలగించకుండా వెళ్లిపోతూ ఉండటంతో గుత్తేదారులకు ఆదాయం పెంచు కుంటున్నారు తప్ప వాహనదారులకు ఒరిగిందేమీ లేదని ద్విచక్ర వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమే నాణ్యత లేకపోవడానికి కారణమన్నారు. మామూళ్ల కు అలవాటు పడి గుత్తేదారులకు బిల్లులు పెట్టడం దారుణం అని స్థానికులు పేర్కొం టున్నారు. సంబంధిత అధికారులు ఈ జంగిల్ వర్క్ను పరిశీలించి నాణ్యమైన పనులు చేపట్టాలని అంటున్నారు.

రోడ్డుకు ఇరువైపులా తొలగించని పిచ్చిమొక్కలు

మామిడి రైతులకు రూ.8 ఇస్తారా.. లేదా..?

ప్రజాశక్తి -తవణంపల్లి: 'మామిడి గుజ్జు పరిశ్రమలకు మామిడి కాయలు ఇచ్చిన రైతులకు కేజీకి మద్దతు ధర 8 రూపాయలు చెల్లిస్తారా?లేదా?' అని మామిడి రైతు సంఘం రైతు సంఘం నాయకులు నిలదీశారు. తవణంపల్లి మండలంలో మామిడి రైతుల సమావేశం కె మునిరత్నం నాయుడు అధ్యక్షతన ఎల్మోహన్ రెడ్డి సమన్వయంతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రైతుల సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం మామిడి గుజ్జు పరిశ్రమలు ఇవ్వాల్సిన ఎనిమిది రూపాయల బకాయిలను వెంటనే రైతుల ఖాతాలకు జమ చేయాలని, గుజ్జు పరిశ్రమలకు మామిడి సరఫరా చేసిన 15 రోజులలోపే నగదు చెల్లించాలనే నిబంధన వున్నా ఆరు నెలలు కావస్తున్నా రైతులకు ఇవ్వక పోవడం చట్ట వ్యతిరేకమన్నారు. పర్య వేక్షించాల్సిన ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. 'ప్రభుత్వం 40 వేల మంది మామిడి రైతుల పక్షమా? లేక 40 గుజ్జు పరిశ్రమల వైపా?' తేల్చుకోవాలన్నారు. మామిడి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు అమలవుతాయనే ఆశతో, నమ్మకంతో రైతులు వున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాలు అమలు కాకపోతే ప్రభుత్వం ఇచ్చిన జీవోలు వ్యర్థం అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం గుజ్జు పరిశ్రమలు 'ఎనిమిది రూపాయలు ఇస్తాయా..లేదా?' ప్రభుత్వం తేల్చాలన్నారు. అలా ప్రభుత్వ ఆదేశాలు అమలు కాకపోతే ప్రభుత్వమే ఇచ్చిన జీవోను తగలబెట్టాలని, అలా చేయని పక్షంలో డిసెంబరులో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో రైతులే చేస్తారని పేర్కొన్నారు. మామిడి రైతు సంఘం జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

మామిడి రైతు సంఘం డిమాండు

ఉపాధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా మామిడి రైతులను ర్యాంపులు, దళారు లు, గుజ్జు పరిశ్రమలు మోసం చేస్తున్నా యన్నారు. గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇక వీటి ఆటలు సాగకుండా అడ్డుకోవాలంటే మామిడి రైతులంతా ఏకం కావాలని పిలుపు నిచ్చారు. మామిడి సంఘం కోశాధికారి సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి సందీప్, ప్రసంగించారు. అనంతరం తవణంపల్లి మండలం మామిడి రైతు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తవణంపల్లి మండల మామిడి రైతు సంఘం గౌరవాధ్యక్షులుగా కె మునిరత్నం నాయుడు, కన్వీనర్గా ఎల్ మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులుగా ఎ దిలీప్ కుమార్ రెడ్డి, , ఉదయ్ కుమార్ రెడ్డి, యూ జనార్ధన్ యాదవ్, టి నారాయణ, టి శివాజీ, రమణారెడ్డి, టీరవి, ఎస్ భాస్కర్ నాయుడు, సురేంద్ర రెడ్డి, తులసి, రామాచారి, కమలాకర్, ముని వెంకట్ రెడ్డి, నిరంజన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి మామిడి రైతులు పాల్గొన్నారు.